ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G), రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్: 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ బుధవారం 21-01-2026 సంపుటి : 1 సంచిక :212 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-

## సీఎం చంద్రబాబును కలిసిన సింగపూర్ అధ్యక్షుడు




సింగపూర్ అధ్యక్షుడు షణ్ముగరత్నంతో సీఎం చంద్రబాబు

**అమరావతి:** ఏపీ సీఎం చంద్రబాబు స్విట్జర్లాండ్‌లోని జ్యూరిక్ చేరుకున్నారు. ఎయిర్ పోర్టులో సీఎంకు ప్రవాసాంధ్రులు ఘనస్వాగతం పలికారు. అనంతరం అక్కడ చంద్రబాబును సింగపూర్ అధ్యక్షుడు షణ్ముగరత్నం, అస్సాం సీఎం హిమంత బిశ్వశర్మ, ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు అజయ్ బంగా కలిశారు. వివిధ అంశాలపై చంద్రబాబు వారితో చర్చించారు. దావోస్‌లో జరగనున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొనేందుకు సీఎం వెళ్లనున్నారు. జ్యూరిక్ నుంచి రోడ్డుమార్గంలో ఆయన దావోస్ చేరుకుంటారు.

## దేశాన్ని మార్చాలనుకుంటున్నారా.. పిటిషనర్‌పై సీజేఐ... ఆగ్రహం..!!

2

న్యాయ సంస్కరణలపై దాఖలైన పిటిషన్‌ను ఉద్దేశించి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ అసహనం వ్యక్తంచేశారు. దానిని విచారించేందుకు నిరాకరించారు. న్యాయసంస్కరణలను పర్యవేక్షించేందుకు ఒక





## సమ్మక్క, సారలమ్మలను దర్శించుకున్న సీఎం రేవంత్‌రెడ్డి

మేడారంలో గద్దెలు, ఆలయ ప్రాంగణాన్ని సీఎం రేవంత్‌రెడ్డి పునఃప్రారంభించారు. అనంతరం తన కుటుంబంతో కలిసి వనదేవతలు సమ్మక్క, సారలమ్మలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మనవడితో కలిసి నిలువెత్తు బంగారాన్ని సీఎం సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా గద్దెల ప్రాంగణంలో పైలాన్‌ను రేవంత్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.





## ఒకేసారి రెండు పథకాలు ప్రారంభం.. ముహూర్తం ఫిక్స్..!!

(ఒకేసారి డబుల్ బొనాంజా)

ఏపీ ప్రజలకు ప్రభుత్వం భారీ గుడ్‌న్యూస్..

- మార్చి నాటికి ఉగాది కానుకగా రెండు పథకాలను విస్తరించనున్నారు
- రాష్ట్రంలోని సామాన్య ప్రజలందరికీ ప్రయోజనం అందించే తీపికబురు
- ఒకటి ఇళ్ల నిర్మాణం కాగా.. మరొకటి అన్న క్యాంటీన్లు...
- ఉగాది రోజు మార్చి 19న రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో 700 అన్న క్యాంటీన్లు
- 5 ఏళ్లలో 15 లక్షల ఇళ్లు నిర్మించాలనే లక్ష్యం పెట్టుకున్నాం
- ప్రతి మూడు నెలలకు ఒకసారి గృహప్రవేశాలు నిర్వహిస్తాం
- పీఎం అవాస్ యోజన పథకంతో భాగస్వామ్యమై పేదలకు పక్కా ఇల్లు నిర్మిస్తున్నాం
- ఇప్పటికే మంజూరైన ఇళ్ల నిర్మాణం శరవేగంగా జరుగుతుంది
- అందరికీ ఇల్లు అనే కాన్సెప్ట్‌తో ప్రభుత్వం ముందుకెళ్తుంది
- పేదలకు తమ ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుంది
- సూపర్ సిక్స్ పథకాలను హామీ ప్రకారం అమలు చేస్తున్నాం...: సీఎం చంద్రబాబు

2లో



ఏపీ ప్రజలకు సీఎం చంద్రబాబు గుడ్ న్యూస్ తెలిపారు. మార్చి నాటికి ఉగాది కానుకగా రెండు పథకాలను విస్తరించనున్నారు. కొత్త అన్న క్యాంటీన్ల ఏర్పాటుతో పాటు పేదలకు నిర్మించిన ఇళ్ల ప్రారంభంపై చంద్రబాబు కీలక ప్రకటన చేశారు. ఉగాది రోజును వీటిని ప్రారంభిస్తామని తెలిపారు.

ఏపీ ప్రజలకు సీఎం చంద్రబాబు భారీ శుభవార్తలు అందించారు. ఒకేసారి డబుల్ బొనాంజా అందించారు. రాష్ట్రంలోని సామాన్య ప్రజలందరికీ ప్రయోజనం అందించే తీపికబురు అందించారు. ఒకటి ఇళ్ల నిర్మాణం కాగా.. మరొకటి అన్న క్యాంటీన్లు. ఉగాది గిఫ్ట్‌గా మార్చి నాటికి వీటిని ప్రజలకు ఏపీ ప్రభుత్వం అందుబాటులోకి తీసుకురానుంది. కొత్త అన్న క్యాంటీన్లను సంక్రాంతి సందర్భంగా ప్రారంభించాల్సి ఉన్నప్పటికీ.. నిర్మాణంలో జాప్యం జరగడం వల్ల నిలిపివేశారు. వీటిని ఎప్పుడు ప్రారంభిస్తామనేది చంద్రబాబు స్పష్టతిచ్చారు. అలాగే పేదలకు కొత్త ఇళ్లను మంజూరు చేస్తుండగా.. తాజాగా వీటికి ఎప్పుడు

## దేశ ప్రజలందరికీ కేంద్రం... భారీ శుభవార్త..!!

కేంద్ర ప్రభుత్వం ఫిబ్రవరి 1వ తేదీన బడ్జెట్ ప్రవేశపెట్టేందుకు సిద్ధమైంది. దీంతో బడ్జెట్‌లో ఎలాంటి ఊరట కలిగించే విషయాలు ఉంటాయనేది ఇప్పటినుంచే చర్చనీయాంశంగా మారింది. ట్యాక్సుల్లో మినహాయింపులు ఏమైనా ఉంటాయా అనేది హాట్‌టాపిక్‌గా మారింది. అలాగే ఈ సారి బడ్జెట్‌లో ఫిక్సడ్ డిపాజిట్ చేసేవారికి కేంద్రం గుడ్‌న్యూస్ తెలపనుంది.

బడ్జెట్‌లో కొత్త పథకం.. ప్రతీఒక్కరికి అందనున్న బెనిఫిట్

కేంద్ర ప్రభుత్వం ఫిబ్రవరి 1వ తేదీన బడ్జెట్ ప్రవేశపెట్టేందుకు సిద్ధమైంది

- బడ్జెట్‌లో ఎలాంటి ఊరట కలిగించే విషయాలు ఉంటాయనేది చర్చనీయాంశం
- ట్యాక్సుల్లో మినహాయింపులు ఏమైనా ఉంటాయా అనేది హాట్‌టాపిక్‌గా మారింది
- ఈ సారి బడ్జెట్‌లో ఫిక్సడ్ డిపాజిట్ చేసేవారికి కేంద్రం గుడ్‌న్యూస్
- సామాన్యులకు ప్రయోజనం చేకూర్చే విధంగా కీలక నిర్ణయాలు ఉంటాయి
- భారత్‌లో ఎక్కువ మంది ఫిక్స్ డ్ డిపాజిట్ల ద్వారా డబ్బులు పొదుపు చేసుకుంటారు
- ఈ సారి బడ్జెట్‌లో ఫ్లెక్సీ ఎఫ్‌డీ స్కీమ్‌ను కొత్తగా మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టనున్నారు

..2వ పేజీలో



2026 బడ్జెట్‌లో దేశ ప్రజలకు ఉపయోగపడేలా కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటనలు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. సామాన్యులకు ప్రయోజనం చేకూర్చే విధంగా కీలక నిర్ణయాలు ఉంటాయని తెలుస్తోంది. ఇన్‌కమ్ ట్యాక్స్‌ల్లో మార్పులతో పాటు ఫిక్సడ్ డిపాజిట్ చేసేవారికి మరింత బెనిఫిట్ జరిగేలా పన్ను మినహాయింపులు ఇవ్వనున్నారని సమాచారం. భారత్‌లో ఎక్కువ మంది ఫిక్స్ డ్ డిపాజిట్ల ద్వారా డబ్బులు పొదుపు చేసుకుంటారు. వీటి ద్వారా వచ్చే వడ్డీ కేవలం ఆదాయంగానే కాకుండా ఆర్థిక స్థిరత్వం, భవిష్యత్తుకు భరోసాగా దేశ ప్రజలు భావిస్తారు. గత కొన్ని సంత్సరాలుగా ఇటువంటి ఆదాయంపై పన్ను మినహాయింపులు మారలేదు. వైద్య, రోజువారీ, మిగతా ఖర్చులు పెరుగతున్న క్రమంలో వీటిల్లో అధిక మినహాయింపులు ఇవ్వాలనే డిమాండ్లు ప్రజల నుంచి గత కొంతకాలంగా వస్తున్నాయి. ఫ్లెక్సీ ఎఫ్‌డీ... ఫిక్స్ డ్ డిపాజిట్ రూపంలో పెట్టుబడి పెట్టేవారికి మరింత లాభం జరిగేలా బడ్జెట్‌లో కేంద్రం నిర్ణయం

## ఏపీ ప్రభుత్వం... కీలక నిర్ణయం..!!

ఏపీ ప్రభుత్వం మరో కొత్త పథకం..

- రైతుల అకౌంట్లోకి రూ.30 వేలు.. నేటి నుంచి దరఖాస్తులు
- పాడి పశువులకు బీమా సౌకర్యం కల్పించనుంది
- పశువుల పోషణపై ఆధారపడే రైతులకు ఉపయోగపడేలా ఈ నిర్ణయం తీసుకుంది
- పశువులు మరణించినప్పుడు రైతులకు ఈ బీమా సొమ్మును అందిస్తారు
- ఈ పథకంలో భాగంగా ప్రీమియం మొత్తాన్ని రైతులు చెల్లించాల్సిన అవసరం లేదు
- 85 శాతం ప్రీమియంను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెల్లిస్తాయి
- మిగతా 15 శాతం ప్రీమియంను రైతులు చెల్లించాల్సి ఉంటుంది

ఏపీలోని రైతులకు ఉపయోగపడేలా మరో కొత్త పథకాన్ని ప్రభుత్వం అమలు చేయనుంది. పశువుల బీమా పథకాన్ని ప్రవేశపెట్టింది. పశువులు ప్రమాదశ్శత్తూ మరణిస్తే రైతులకు ఆర్థిక సాయం అందించనున్నారు. ఇందుకోసం కొంత మొత్తంలో రైతులు ప్రీమియం చెల్లించాల్సి ఉంటుంది. మిగతా ప్రీమియంను ప్రభుత్వం భరిస్తుంది.

..2లో..



ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పాడి పశువులకు బీమా సౌకర్యం కల్పించనుంది. పశువుల పోషణపై ఆధారపడే రైతులకు ఉపయోగపడేలా ఈ నిర్ణయం తీసుకుంది. పశువుల బీమా పథకం పేరుతో అమలు చేయనున్న దీనికి సంబంధించి దరఖాస్తులను జనవరి 19 నుంచి ఆహ్వానిస్తున్నారు. నేటి

## ఒకేసారి రెండు పథకాలు ప్రారంభం..

# ముహూర్తం ఫిక్స్..!!

**(మొదటిపేజీ తరువాయి)**
గృహప్రవేశాలు చేస్తామనేది కూడా వెల్లడించారు.
**ఉగాది రోజున కొత్త అన్న క్యాంటీన్లు...** ఉగాది రోజు మార్చి 19న రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో 700 అన్న క్యాంటీన్లను కొత్తగా ప్రారంభించనున్నట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. వీటి ద్వారా గ్రామాణ ప్రాంతాల్లో నివసించే ప్రజలు, కూలీలు, పేదలకు తక్కువ ధరకే నాణ్యమైన భోజనం లభిస్తుందని అన్నారు. ఇప్పటివరకు సిటీలు, పట్టణ ప్రాంతాల్లో మాత్రమే ఏర్పాటు చేయగా.. ఉగాది నుంచి మండల కేంద్రాల్లో కూడా అన్న క్యాంటీన్లు ఏర్పాటు అవుతాయన్నారు. మండల కేంద్రాల్లో కూడా వీటిని ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేల నుంచి వినతులు వచ్చాయి. దీంతో ప్రభుత్వం ఆమోదముద్ర వేసింది. ఈ సంక్రాంతికే కొత్త అన్న క్యాంటీన్లను ప్రారంభించాల్సి ఉంది. కానీ కొన్ని అడ్డంకులు రావడంతో వాయిదా వేశారు. ఉగాదికి ఏకంగా 700 అన్న క్యాంటీన్లు కొత్తగా రానుండటంతో ఇది ఏపీ ప్రజలకు తీపికబురుగా చెప్పవచ్చు. కేవలం రూ.5కే టిఫిన్, లంచ్, డిన్నర్ చేయవచ్చు.
**కొత్త ఇళ్లు ప్రారంభం...** ఉగాది రోజున 5 లక్షల గృహ ప్రవేశాలు నిర్వహించనున్నట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఇప్పటివరకు 3 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తయిందన్నారు. 5 ఏళ్లలో 15 లక్షల ఇళ్లు నిర్మించాలనే లక్ష్యం పెట్టుకున్నామని అన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి గృహప్రవేశాలు నిర్వహిస్తామని తెలిపారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా మంగళగిరిలో టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొన్నారు. ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించిన అనంతరం ప్రసంగం చేశారు. ఎన్టీఆర్ స్ఫూర్తితోనే అన్న క్యాంటీన్లు తెచ్చామని, ఉగాది సందర్భంగా 700 కొత్త అన్న క్యాంటీన్లను నెలకొల్పుతామన్నారు. పీఎం అవాస్ యోజన పథకంతో భాగస్వామ్యమై రాష్ట్రంలోని పేదలకు పక్కా ఇల్లు నిర్మిస్తున్నామన్నారు. ఇప్పటికే మంజూరైన ఇళ్ల నిర్మాణం శరవేగంగా జరుగుతుందని పేర్కొన్నారు. అందరికీ ఇల్లు అనే కాన్సెప్ట్‌తో ప్రభుత్వం ముందుకెళ్తుందని తెలిపారు. పేదలకు తమ ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని, సూపర్ సిక్స్ పథకాలను హామీ ప్రకారం అమలు చేస్తున్నట్లు తెలిపారు.

## దేశ ప్రజలందరికీ కేంద్రం...

# భారీ శుభవార్త..!

**(మొదటిపేజీ తరువాయి)** తీసుకోనుందని వార్తలు వస్తున్నాయి. ఈ సారి బడ్జెట్‌లో ఫ్లెక్సీ ఎఫ్‌డీ స్కీమ్‌ను కొత్తగా మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టనున్నారని తెలుస్తోంది. దీని ద్వారా ఎఫ్?డీ ద్వారా వచ్చే త్రైమాసిక వడ్డీని తిరిగి మళ్లీ పెట్టుబడి పెట్టే అవకాశం లభించనుందని తెలుస్తోంది. అలాగే ఎఫ్‌డీ ముందుగా ఉపసంహరించుకోవాలంటే ఇప్పటివరకు విధించే ఛార్జీలను రద్దు చేయనున్నారు. ఇక యూపీఐ యాప్స్ ద్వారా చేసే డిజిటల్ ఎఫ్‌డీలకు సెక్షన్ 80 సీ ప్రకారం పన్ను మినహాయింపుల ఉండే అవకాశముందని తెలుస్తోంది.
**సీనియర్ సిటిజన్లకు ఊరట..** ఇక ఇప్పటివరకు ఆదాయపు పన్ను చట్టం సెక్షన్ 80టీటీబీ కింద సినియర్ సిటిజన్లకు రూ.50 వేలకు పన్ను మినహాయింపు ఉంది. ఈ బడ్జెట్‌లో ఫిక్స్‌డ్ డిపాజిట్లు చేసే సీనియర్ సిటిజన్లకు ఇచ్చే పన్ను మినహాయింపు పరిమితిని రూ.లక్షకు పెంచనున్నారని తెలుస్తోంది. ఇక రూ.15 లక్షల్లోపు ఎఫ్‌డీ చేసే సీనియర్ సిటిజన్లకు 7.5 శాతం వడ్డీ చెల్లించేలా బడ్జెట్?లో నిర్ణయాలు ఉండొచ్చు. అలాగే కేంద్ర ప్రభుత్వం సేవింగ్స్ క్రెడిట్ అనే కొత్త వ్యవస్థను ఈ బడ్జెట్‌లో ప్రవేశపెట్టనుందని తెలుస్తోంది. దీని ద్వారా 3 ఏళ్లు లేదా అంతకంటే ఎక్కువ పరిమితి గల ఎఫ్?డీలపై రూ.2 లక్షల వరకు వచ్చే ఆదయాంపై 30 శాతం వరకు పన్ను మినహాయింపు ఉండొచ్చు.
**ఇక ఎంఎస్ఎంఈలకు చౌక ధరకే లోన్లు...** ఇక చిన్న కంపెనీలకు చవక వడ్డీ రేటుకే రుణాలు అందించనున్నారు. 2026 బడ్జెట్‌లో ఈ నిర్ణయం ప్రకించనున్నారు. కేవలం 9 శాతం కంటే తక్కువ వడ్డీ రేటుకే ఎంఎస్ఎంఈలకు రుణాలు ఇచ్చే అవకాశముంది.

## దేశాన్ని మార్చాలనుకుంటున్నారా..

# పిటిషనర్‌పై సీజేఐ ఆగ్రహం

**(మొదటిపేజీ తరువాయి)** కమిటీని ఏర్పాటుచేయాలని కోరుతూ ఈ వ్యాజ్యం దాఖలైంది. అలాగే ప్రతి కేసు 12 నెలల్లో పరిష్కారం అయ్యేలా చూడాలని పిటిషనర్ కోరారు. ఈ పిటిషన్‌పై సీజేఐ (CJI) స్పందిస్తూ.. "న్యాయసంస్కరణల అంశమైతే.. దానికోసం మేం ఎవరినీ కోర్టు వరకు రానివ్వం. మీరు ఈ దేశాన్ని మార్చాలని అనుకుంటున్నారా.. అందుకోసం పిటిషన్ వేయాల్సిన అవసరం లేదు. ఒక లేఖ రాసి నాకు పంపండి. మీ సలహాలు ఏవైనా సరే రాసివ్వండి. అవి సాధ్యమో, కాదో మేం పరిశీలిస్తాం. బయట నిలబడి కెమెరా ముందు మాట్లాడటానికి పిటిషన్లు వేయొద్దు. ఇక, ప్రతి న్యాయస్థానం ఒక కేసులో 12 నెలల్లో తీర్పు చెప్పాలని మీరు కోరుతున్నారా..? మీకు అలాంటి కోర్టులు ఎన్ని కావాలి.. అవి ఎక్కడి నుంచి వస్తాయి.." అని వ్యాఖ్యానించారు

# ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం..!!

**(మొదటిపేజీ తరువాయి)** నుంచి రైతులు దరఖాస్తు చేసుకుని ఈ పథకంలో చేరవచ్చు. పశువులు మరణించినప్పుడు రైతులకు ఈ బీమా సొమ్మును అందిస్తారు. ఈ పథకంలో భాగంగా



ప్రీమియం మొత్తాన్ని రైతులు చెల్లించాల్సిన అవసరం లేదు. 85 శాతం ప్రీమియంను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెల్లిస్తాయి. మిగతా 15 శాతం ప్రీమియంను రైతులు చెల్లించాల్సి ఉంటుంది.
**బీమా ఎంతంటే..?...** గేదెలు, ఆవులకు రూ.30 వేలు, నాటు పశువులకు రూ,15 వేలు, మేలు జాతి ఎద్దులు, దున్నలకు రూ.30 వేలు, నాటు ఎద్దులు, దున్నలకు రూ.15 వేల చొప్పున బీమా ఉంటుంది. రూ.30 వేల విలువైన పశువులకు రూ.1920 ప్రీమియం ఉంటుంది. వీటిల్లో రూ.1632ను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెల్లిస్తాయి. మిగతా రూ.288 రైతులు చెల్లిస్తే సరిపోతుంది. ఇక రూ.15 వేలు విలువ చేసే పశువులకు ప్రీమియం రూ.960 ఉంటుంది. వీటిల్లో కేంద్ర వాటా పోనూ రైతుల వాటా రూ.144 చెల్లించాల్సి ఉంటుంది. అయితే ఈ బీమా పథకంలో కొన్ని పరిమితులు విధించారు. గరిష్టంగా 10 ఆవులు, గేదెలకు మాత్రమే బీమా కల్పిస్తారు. ఇక 100 జీవాలు, 50 పందులకు మాత్రమే బీమా వర్తిస్తుంది.
**దరఖాస్తు ఎలా చేసుకోవాలంటే..?...** ఈ పథకానికి దరఖాస్తులు నేటి నుంచి ప్రారంభమయ్యాయి. ఇందుకోసం రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నారు. ఈ శిబిరాల్లో రైతులు తమ పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించుకోవడంతో పాటు బీమా పథకంలో చేరేందుకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఇక్కడే ప్రీమియం కూడా చెల్లించవచ్చు. ఈ నెల 31వ తేదీ నుంచి రాష్ట్ర ప్రభుత్వం పశువులకు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తోంది. ఈ శిబిరాల్లో కూడా పశువుల బీమా పథకం కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. ఇక్కడే ప్రీమియం కూడా చెల్లించవచ్చు. అలాగే ఈ ప్రత్యేక శిబిరాల్లో బీమా పథకంలో చేరని రైతుల వివరాలు కూడా ప్రదర్శిస్తారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఈ పథకాన్ని అమలు చేస్తున్నాయి. దీంతో ప్రమాదవశాత్తూ పశువులు అనారోగ్యానికి గురైౖ లేదా ప్రమాదంలో మరణిస్తే బీమా సొమ్ము రైతులకు అందుతుంది. పశు పోషణపై ఆధారపడి జీవించే రైతులకు నష్టం జరగకూడదనే ఉద్దేశంతో ఈ పథకాన్ని ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయి.

# మళ్లీ తగ్గిన బంగారం,వెండి ధరలు..

## తులం గోల్డ్ హైదరాబాద్‌లో ఇప్పుడు ఎంతంటే?

**ఇది ప్రపంచ మార్కెట్ ధోరణులు, స్థానిక డిమాండ్ రెండింటినీ ప్రతిబింబిస్తుంది. ముఖ్యంగా పండుగ సీజన్లలో. సమాచారంతో కూడిన కొనుగోలు లేదా పెట్టుబడి నిర్ణయాలు తీసుకోవడానికి నేటి బంగారం రేటును అనుసరించడం చాలా ముఖ్యం. ధరలు చాలా డైనమిక్?గా ఉంటాయి. ఏ రోజుకు ఆ రోజు హెచ్చుతగ్గులకు లోనవుతాయి. బంగారంతో పాటు, గత కొన్ని రోజులుగా వెండి ధరలు కూడా రికార్డు స్థాయిలో పెరుగుతూ పోతున్నాయి. ఇవాళ్టి బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో ఇప్పుడు చూద్దాం.**



పెట్టుబడిదారులకు అత్యంత సురక్షితమైన మార్గంగా పేరున్న బంగారం ధరలు ఎప్పుడూ ఆసక్తికరంగానే ఉంటాయి. ఈ క్రమంలోనే బంగారం ధరను పెట్టుబడిదారులు, వినియోగదారులు నిశితంగా గమనిస్తారు. ఇది ప్రపంచ మార్కెట్ ధోరణులు, స్థానిక డిమాండ్ రెండింటినీ ప్రతిబింబిస్తుంది. ముఖ్యంగా పండుగ సీజన్లలో. సమాచారంతో కూడిన కొనుగోలు లేదా పెట్టుబడి నిర్ణయాలు తీసుకోవడానికి నేటి బంగారం రేటును అనుసరించడం చాలా ముఖ్యం. ధరలు చాలా డైనమిక్?గా ఉంటాయి. ఏ రోజుకు ఆ రోజూ హెచ్చుతగ్గులకు లోనవుతాయి. బంగారంతో పాటు, గత కొన్ని రోజులుగా వెండి ధరలు కూడా రికార్డు స్థాయిలో పెరుగుతూ పోతున్నాయి. బంగారంతో పాటు వెండికి కూడా భారతీయుల్లో విపరీతమైన డిమాండ్ ఉంటుంది. ముఖ్యంగా పారిశ్రామిక అవసరాలు , ఆభరణాల తయారీలో వెండి పాత్ర కీలకం. ఈరోజు జనవరి 19, 2026 నాటి లేటెస్ట్ మార్కెట్ అప్?డేట్స్ ప్రకారం, బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో ఇప్పుడు చూద్దాం. చెన్నైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,44,8600 లు ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.1,32,790 గా ఉంది. వెండి కిలో ధర రూ.3,09,900 ముంబైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,43,770, 22 క్యారెట్ల ధర రూ.1,31,790 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,94,900 లుగా ఉంది. ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,43,920 క్యారెట్ల ధర రూ.1,31,940 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,94,900 లుగా ఉంది. కోల్‌కతాలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,43,770, 22 క్యారెట్ల ధర రూ.1,31,790 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,94,900 లుగా ఉంది. బెంగళూరులో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,43,770, 22 క్యారెట్ల ధర రూ.1,31,790 గా ఉంది. వెండి కిలో ధర రూ.2,94,900 లుగా ఉంది. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,43,770, 22 క్యారెట్ల ధర రూ.1,31,790 గా ఉంది. వెండి కిలో ధర రూ.3,09,900గా ఉంది. విజయవాడలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,38,230, 22 క్యారెట్ల ధర రూ.1,26,710 గా ఉంది. వెండి కిలో ధర రూ.3,09,900గా ఉంది. విశాఖపట్నంలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.1,43,770, 22 క్యారెట్ల ధర రూ.1,31,790 గా ఉంది. వెండి కిలో ధర రూ.3,09,900గా ఉంది. ఇక్కడ పేర్కొన్న బంగారం ధరలు ఉదయం 8 గంటలలోపు అందిన సమాచారం మేరకు మాత్రమే. ధరలు ప్రతి క్షణం మారవచ్చు. అందువల్ల బంగారం కొనుగోలుదారులు ఇచ్చిన సమయంలో ప్రత్యక్ష ధరలను ట్రాక్ చేయాలి. ఇక్కడ పేర్కొన్న ధరలు నిన్నటి ముగింపు ధరలు అయితే నేటి ధర తగ్గుదలతో లేదా పెరుగుదలతో ప్రారంభమవుతుంది. అలాగే, అన్ని నగరాల్లో ఈ ధరలు ఒకే విధంగా ఉండవు. స్థానిక డిమాండ్, సరఫరా, అలాగే రాష్ట్ర పన్నులు, తదితర అంశాల ప్రకారం ఎప్పటికప్పుడు మారుతుంటాయి.. అందుకే అన్ని ప్రధాన నగరాల్లో కూడా ధరల్లో వ్యత్యాసాలు ఉంటాయి. ఒకవేళ మీకు బంగారం, వెండి ధరల లేటెస్ట్ అప్?డేట్ గురించి తెలుసుకోవాలంటే ఈ మొబైల్ నెంబర్?కు 8955664433కు మిస్డ్ కాల్ ఇవ్వవచ్చు.

# ఏపీకి గుడ్‌న్యూస్ చెప్పిన కేంద్రం..


**రాష్ట్రంలో భారీ కార్యాలయం ఏర్పాటుకు నిర్ణయం.. భారీగా ఉద్యోగాలు!**

**విశాఖ వాసులకు కేంద్ర ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. విశాఖపట్నంలో కేంద్ర హోంశాఖ ఆధ్వర్యంలో ఇమిగ్రేషన్ బ్యూరో కార్యాలయం ఏర్పాటు కానుంది. దీనితో ఉత్తరాంధ్రతో పాటు ఒడిశా, ఛత్తీస్?గఢ్ ప్రజలకు విదేశీ ప్రయాణాలకు హైదరాబాద్, చెన్నైపై ఆధారపడాల్సిన అవసరం ఉండదు. ఈ కార్యాలయం విశాఖ విమానాశ్రయానికి అంతర్జాతీయ గుర్తింపు తెచ్చి, అంతర్జాతీయ విమాన సేవలు, కార్గో కార్యకలాపాలకు మార్గం సుగమం చేస్తుంది. పర్యాటకం, వ్యాపారం, ఉపాధి అవకాశాలు పెరిగి, విశాఖ ప్రపంచ స్థాయి కేంద్రంగా ఎదుగుతుంది.**







విశాఖపట్నానికి మరో కీలక కేంద్ర ప్రభుత్వ కార్యాలయం రానుంది. కేంద్ర హోంశాఖ పరిధిలో పనిచేసే ఇమిగ్రేషన్ బ్యూరో కార్యాలయాన్ని విశాఖలో ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీనితో ఉత్తరాంధ్ర ప్రజలకు విదేశీ ప్రయాణాల విషయంలో పెద్ద ఊరట లభించనుంది. ఇప్పటివరకు ఇమిగ్రేషన్ ప్రక్రియల కోసం హైదరాబాద్?, చెన్నై వంటి నగరాలపై ఆధారపడాల్సి వస్తుండగా, ఇకపై విశాఖ నుంచే ఈ సేవలు అందుబాటులోకి రానున్నాయి. ప్రస్తుతం విశాఖ విమానాశ్రయం దేశీయ ప్రయాణాలకు మాత్రమే పరిమితమై ఉంది. అంతర్జాతీయ విమానాలు ప్రారంభించాలంటే ఇమిగ్రేషన్ సదుపాయాలు తప్పనిసరి. ఈ నేపథ్యంలో విశాఖలో ఇమిగ్రేషన్ బ్యూరో కార్యాలయం ఏర్పాటు చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కేంద్ర హోంశాఖ అధికారికంగా ఈ నిర్ణయం తీసుకోవడంతో అవసరమైన ప్రక్రియలను వేగంగా పూర్తి చేయనున్నారు. విమానాశ్రయంలో అవసరమైన మౌలిక సదుపాయాలు, సిబ్బంది నియామకంపై సంబంధిత శాఖలు దృష్టి సారించాయి ఇమిగ్రేషన్ బ్యూరో కార్యాలయం ఏర్పాటు కావడం వల్ల విశాఖ విమానాశ్రయానికి అంతర్జాతీయ గుర్తింపు లభించే అవకాశాలు పెరుగుతాయని అధికారులు భావిస్తున్నారు. విదేశీ విమానాల నిర్వహణతో పాటు కార్గో సేవలు కూడా విస్తరించే అవకాశం ఉంది. దీని వల్ల వ్యాపారం, పరిశ్రమలు, పర్యాటక రంగానికి కొత్త ఊపొస్తుందని అంచనా. ముఖ్యంగా ఐటీ, ఎగుమతులు, విద్యార్థుల విదేశీ ప్రయాణాలకు ఇది ఎంతో ఉపయోగపడనుంది. సరిహద్దు ప్రాంతాల ప్రజలు కూడా విశాఖ విమానాశ్రయాన్ని వినియోగించుకునే అవకాశం ఏర్పడుతుంది. కేంద్ర ప్రభుత్వ కార్యాలయం రావడం వల్ల ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని భావిస్తున్నారు. మొత్తంగా విశాఖను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లే దిశగా ఇది మరో కీలక అడుగుగా అధికారులు పేర్కొంటున్నారు.

## కొత్త రేషన్ కార్డులపై సీఎం రేవంత్

# సంచలన ప్రకటన..

**తెలంగాణలో కొత్త రేషన్ కార్డు కోసం ఎదురుచూస్తున్నారా..? అలాంటివారికి సీఎం రేవంత్ రెడ్డి శుభవార్త అందించారు. తాజాగా జరిగిన కార్యక్రమంలో రేషన్ కార్డులపై కీలక ప్రకటన చేశారు. కొత్తవారు రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం పరిశీలించి రేషన్ కార్డు ఇస్తుందన్నారు.**

తెలంగాణ ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డి తీపికబురు అందించారు. అర్హులైన ప్రతీఒక్క కుటుంబానికి కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తామని తెలిపారు. ఒకవేళ అర్హత ఉన్నా రేషన్



కార్డు అందకపోతే కొత్తగా దరఖాస్తులు చేసుకోవాలని రాష్ట్రంలోని ప్రజలందరికీ సూచించారు. రాష్ట్రంలోని ప్రతీ పేద కుటుంబానికి రేషన్ కార్డులు అందిస్తామని ప్రకటించారు. అర్హత ఉండి లబ్ది పొందకుండా ఎవరూ ఉండకూడదని తెలిపారు. ఖమ్మం జిల్లా మద్దులపల్లిలో బహిరంగ సభలో రేవంత్ రెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా రేషన్ కార్డులపై కీలక ప్రకటన చేశారు. తమ ప్రభు త్వంలో పేదలెవ్వరూ ఇబ్బంది పడకూడదని, ఏ ఒక్కరూ ఆహార భద్రతకు దూరం కాకూడదని అన్నారు. రేషన్ కార్డుకు అర్హత ఉండి ఇప్పటివరకు పొందనివారు తప్పనిసరిగా కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని పిలుపునిచ్చారు. పేదలందరికీ రేషన్ కార్డులు అందించే బాధ్యత తమ ప్రభుత్వం తీసుకుంటుందని రేవంత్ అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కొత్త రేషన్ కార్డుల కోసం ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా దరఖాస్తులు ఆహ్వానించిందన్నారు. అర్హులైన వారికి రేషన్ కార్డులు జారీ చేశామని, ఇంకా ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకుంటే అధికారులు పరిశీలించి నిజమైన లబ్దిదారులు అయితే రేషన్ కార్డు జారీ చేస్తారని రేవంత్ స్పష్టం చేశారు. కేవలం రేషన్ అందుకోవడానికే కాకుండా ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందేందుకు రేషన్ కార్డు ఉయోగపడుతుందన్నారు. గత ప్రభుత్వం రేషన్ కార్డుల జారీ ప్రక్రియను నిలిపివేసిందని, దీని వల్ల పేదలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. ఖమ్మం జిల్లా ఏదులాపురంలో జేఎన్?టీయూ ఇంజినీరింగ్ కాలేజ్?ను సీఎం రేవంత్ ప్రారంభించారు. అలాగే నర్సింగ్ కాలేజీని కూడా ప్రారంభించారు. కూసుమంచిలో 100 పడకల ఆస్పత్రికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. మద్దులపల్లిలో మార్కెట్ యార్డుకు ప్రారంభోత్సవం చేశారు.



# పంచాయతీలకు స్టాంపు డ్యూటీ చెల్లించాలని పంచాయతీరాజ్ కమిషనర్ కు వినతి

**జనవరి 20 గాయత్రి వార్తలు**

అమరావతి: రాష్ట్రంలోని పంచాయతీలకు రిజిస్ట్రేషన్ శాఖ ద్వారా రావలసిన స్టాంపు డ్యూటీ బకాయిలు వెంటనే చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణ తేజకు వినతిపత్రం అందజేశారు . మంగళవారం మంగళగిరిలోని ఆయన చాంబర్ లో ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు, అఖిల భారత పంచాయతీ పరిషత్ (డిల్లీ)జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ జాస్తి



వీరాంజనేయులు, వైయస్సార్ కడప జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, రాష్ట్ర సర్పంచుల సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు చందు వెంకట సాంబశివరావు తదితరులు కమిషనర్ ను కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. కొన్ని సంవత్సరాలుగా పంచాయతీలకు స్టాంప్ డ్యూటీ చెల్లించకపోవడంతో అభివృద్ధి పూర్తిగా కుంటుబడిందన్నారు. పంచాయతీలు అభివృద్ధి పథంలో నడిచేందుకు స్టాంపు డ్యూటీని వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీల్లో బిల్లులు ఆంక్షలు లేకుండా గతంలో ఇచ్చిన ప్రభుత్వ ఆదేశాలను సడలించాలని చేసిన పనులకు ప్రతి బిల్లు పాస్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని వినతిపత్రం ఇచ్చారు దీనిపై కమిషనర్ సానుకూలంగా స్పందించారు .కుడా నిధులు విడుదల చేయాలి ..కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ నుంచి పంచాయతీలకు రావాల్సిన బకాయి నిధులను వెంటనే విడుదల చేయించాలని కూడా వారు కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు. దీని ద్వారా పంచాయతీల అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు.

# పాటిబండ్ల గ్రామంలో బాల్య వివాహాలపై అవగాహన.

**పెదకూరపాడు: జనవరి 20గాయత్రి వార్తలు**



మండల పరిధిలోని పాటిబండ్ల గ్రామంలో మంగళవారం బాల్యవివాహాలపై అవగాహన సదస్సు ఐసిడిఎస్ 75 తాళ్లూరి వారి ఆధ్వర్యంలో తల్లిదండ్రులకు బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమాన్ని సూపర్వైజర్ షేక్ హిమాంబి నిర్వహించారు. 18 సంవత్సరాల నిండిన తర్వాత ఆడపిల్లకు,21 సంవత్సరాలు నిండిన తర్వాత మగ పిల్లవాడికి పెళ్లి చేయాలని తెలిపారు. చిన్న వయసులో బాలికలకు వివాహం చేయడం ద్వారా గర్భసంచి ఎదుగుదల లేక తల్లి బిడ్డ ఇబ్బందులు గురవుతారన్నారు.

# రాష్ట్రంలో గ్రామపంచాయతీల సమస్యల పరిష్కారం కోసం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు వినతి

**అమరావతి: గాయత్రి వార్తలు**

రాష్ట్రంలోని గ్రామపంచాయతీల అభివృద్ధి కోసం అలాగే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సర్పంచుల సమస్యల పరిష్కారం కోసం చర్యలు చేపట్టాలని కోరుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కు ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. మంగళవారం ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో డిప్యూటీ సీఎంను రాష్ట్ర సర్పంచుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు , అగ్నికుల క్షత్రియ అభివృద్ధి సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు ,అఖిల భారత పంచాయతీ పరిషత్ (ఢిల్లీ) జాతీయ ఉపాధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంక్షేమ సంఘం ముఖ్య సలహాదారు డాక్టర్ జాస్తి వీరాంజనేయులు, రాష్ట్ర సర్పంచుల సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు చందు వెంకట సాంబశివరావు, వైయస్సార్ కడప జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు కొనిరెడ్డి శివచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఉప ముఖ్యమంత్రిని కలిశారు. ఈ సందర్భంగా పంచాయతీలకు సంవత్సరంకుపైగా రావాల్సిన స్టాంప్



డ్యూటీని వెంటనే చెల్లించేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. అలాగే 15వ ఆర్థిక సంఘం నిధులను వినియోగించుకునే విషయంలో ప్రభుత్వం విధించిన ఆంక్షలను ఎత్తివేయాలని కోరారు. దీంతోపాటు కడప అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ నుంచి గ్రామపంచాయతీలకు రావాల్సిన బకాయిలను విడుదల చేయించాలని కోరారు. దీంతో పాటు ఇంకా పలు సమస్యలను పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లారు . గ్రామపంచాయతీల సర్పంచుల సమస్యలను సావధానంగా ఆలకించిన పవన్ కళ్యాణ్ వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. సర్పంచుల సమస్యల పరిష్కారానికి ఉప ముఖ్యమంత్రి హామీ ఇవ్వడంపై సర్పంచుల సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# మల్లాది గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరం.


**అమరావతి: జనవరి20 గాయత్రి వార్తలు**



మండలంలోని మల్లాది గ్రామంలో ఉచిత పశు ఆరోగ్య శిబిరం మంగళవారం నిర్వహించారు. డా పూర్ణ చరణ్ (పశు వైద్యులు) అనిమల్ హస్బెండ్రీ అసిస్టెంట్స్ గోపాల మిత్రలు గేదెలకు,దూడలకు ,మేకలు మరియు గొర్రెలకు నట్టల నివారణ మందులు,చూడి పరీక్షలు,ఎదకు రాని పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందుల అందించారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు భవిరిశెట్టి వెంకటేశ్వరరావు మండల అధ్యక్షులు మంచినేని రాజా పాల్గొన్నారు.

# రెవెన్యూ అంశాల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి:

**నరసరావుపేట జనవరి 20 గాయత్రి వార్తలు**



రెవెన్యూ అంశాల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సీసీఎలచవతీతీచ వీడియో కాన్ఫరెన్స్?లో కలెక్టర్ కృతిక శుక్లా అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రెవెన్యూ అంశాలు, భూ సర్వే, ప్రభుత్వ ప్రాధాన్యత పనులపై రాష్ట్ర భూపరిపాలన కమిషనర్ సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్?లో జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా పాల్గొన్నారు.

# శ్రీ వాసవి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం

**బాపట్ల:జనవరి 20 గాయత్రి వార్తలు**



శ్రీ వాసవి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా పొన్నూరు పట్టణంలోని వాసవి అమ్మవారి దేవస్థానం నందు అమ్మవారి కలశ మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పొన్నూరు ఎమ్మెల్యే సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు., ఈ కార్యక్రమంలో పొన్నూరు పట్టణ మండల ఆర్యవైశ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# గేదెలకు కాలుకుంట టీకాలు వేసిన వెటర్ని డాక్టర్

**పెదకూరపాడు: జనవరి 20 గాయత్రి వార్తలు**



గాలి కుంటి వ్యాధులపై పాటిబండ్ల గ్రామంలో మంగళవారం రైతులకు అవగాహన కల్పించారు. వెటర్నరీ డాక్టర్ కే శివకుమారి పాల్గొని మాట్లాడుతూ ఈ సీజన్లో ఎద్దులు ఆవులు గొర్రెలు కోళ్లకు సూడి గేదెలకు సీజన్ వారిగా గాలి కుంటి వ్యాధులు నట్ట నివారణ వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నాయని అన్నారు. ముందుగా రైతులు పశువులపై జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

# గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో రూ.3.10 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**గుంటూరు జనవరి 23 గాయత్రి వార్తలు**

**మౌలిక సదుపాయాల విస్తరణకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి శ్రీకారం చుట్టారు.**



గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో ప్రజలకు మరింత మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా గళ్ళా మాధవి గారు రూ. 3.10 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు మంగళవారం శంకుస్థాపన చేశారు.

23వ డివిజన్ పరిధిలోని హజరత్ కాలే మస్తాన్ వలి బాబా దర్గా వెనుక వైపు, ఐదీూ బ్యాంక్ నుంచి మూడు బొమ్మల సెంటర్ వరకు ఎప్పటినుంచో పెండింగ్‌లో ఉన్న రోడ్డును పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో రూ. 50 లక్షల వ్యయంతో రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ రహదారి ఇప్పటికే కొంత భాగంలో మాత్రమే ఉండటంతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో, మొత్తం రోడ్డు ఒకే విధంగా జజ రోడ్డుగా పూర్తి చేయాలని నిర్ణయించారు.

# మున్సిపల్ పాఠశాలలలో 100% ఉత్తీర్ణత శాతమే లక్ష్యం

**గుంటూరు:జనవరి 20 గాయత్రి వార్తలు**



మున్సిపల్ స్కూల్స్ లో 100% ఉత్తీర్ణతే లక్ష్యంగా పదవ తరగతి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని నిపుణుల చేత తయారు చేయబడి 2025 పరీక్షలలో 550 మార్కులకు పైగా సాధించిపెట్టిన ఎసచవతీతీచస్సి స్టడీ మెటీరియల్ టీచర్స్ కాపీస్ ని ఎస్ టి యు గుంటూరు వెస్ట్ నగర శాఖ వివిధ మున్సిపల్ హైస్కూల్లోకి అందించారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మహి ప్రధాన కార్యదర్శి శంకర్ ఆర్థిక కార్యదర్శి మధు ఇతరులు పాల్గొన్నారు.


# పాటిబండ్ల గ్రామంలో బాల్య వివాహాలపై అవగాహన.

**పెదకూరపాడు: జనవరి 20గాయత్రి వార్తలు**



మండల పరిధిలోని పాటిబండ్ల గ్రామంలో మంగళవారం బాల్యవివాహాలపై అవగాహన సదస్సు ఐసిడిఎస్ 75 తాళ్లూరి వారి ఆధ్వర్యంలో తల్లిదండ్రులకు బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమాన్ని సూపర్వైజర్ షేక్ హిమాంబి నిర్వహించారు. 18 సంవత్సరాల నిండిన తర్వాత ఆడపిల్లకు,21 సంవత్సరాలు నిండిన తర్వాత మగ పిల్లవాడికి పెళ్లి చేయాలని తెలిపారు. చిన్న వయసులో బాలికలకు వివాహం చేయడం ద్వారా గర్భసంచి ఎదుగుదల లేక తల్లి బిడ్డ ఇబ్బందులు గురవుతారన్నారు.


# భక్తిశ్రద్ధలతో వాసవిమాత ఆత్మార్పణ దినోత్సవం

**పెదకూరపాడు జనవరి 20 గాయత్రి వార్తలు**



మండల కేంద్రం పెదకూరపాడు త్రిశక్తి పీఠం వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో మంగళవారం వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం నిర్వహించారు. అర్యవైశ్యుల ఆరాధ్య దైవం వాసవిమాతకు నగర సంకీర్తన, గణపతిపూజ, అభిషేకాలు, మహా మంగళహారతి జరిపారు. ఆర్యవైశ్య మహిళలు లక్ష్య కుంకుమార్చన, ప్రత్యేక భజనలు, ప్రదక్షిణలు సేవలు చేశారు. ఈ సందర్భంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. పూజలు నిర్వహించారు. పంచామృతాభిషేకాలు ఘనంగా చేశారు. తదుపరి అష్టోత్తర సహస్ర నామార్చనలను నిర్వహించారు. అమ్మవారికి విశేషంగా ప్రత్యేక పూజలు కూడా జరిపారు. హోమగుండం ఏర్పాటు చేసి ఘనంగా పూజలు నిర్వహించారు. కమిటీ నిర్వాహకులు పెద్దలు భక్తులు పాల్గొన్నారు.

# మైనర్లకు వాహనాలు ఇస్తే కేసులు నమోదు చేస్తాం- ఎస్సై

**అమరావతి:జనవరి 20గాయత్రి వార్తలు**

స్థానిక సత్తనపల్లి రోడ్ లో నరేష్ మంగళవారం వాహనాలు తనిఖీచేపట్టారు.



మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని ఎసచవతీతీచ నరేష్ తెలిపారు. సుమారు 20 వాహనాలను ఆపి 10 వాహనాలకు అపరాధ రుసుము వసూలు చేశారు. రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ వాహనాలు నడపాలని ఎస్సై కోరారు. ఈ వాహనాల తనిఖీలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


# పాటిబండ్ల గ్రామంలో బాల్య వివాహాలపై అవగాహన.

**పెదకూరపాడు: జనవరి 20గాయత్రి వార్తలు**



మండల పరిధిలోని పాటిబండ్ల గ్రామంలో మంగళవారం బాల్యవివాహాలపై అవగాహన సదస్సు ఐసిడిఎస్ 75 తాళ్లూరి వారి ఆధ్వర్యంలో తల్లిదండ్రులకు బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమాన్ని సూపర్వైజర్ షేక్ హిమాంబి నిర్వహించారు. 18 సంవత్సరాల నిండిన తర్వాత ఆడపిల్లకు,21 సంవత్సరాలు నిండిన తర్వాత మగ పిల్లవాడికి పెళ్లి చేయాలని తెలిపారు. చిన్న వయసులో బాలికలకు వివాహం చేయడం ద్వారా గర్భసంచి ఎదుగుదల లేక తల్లి బిడ్డ ఇబ్బందులు గురవుతారన్నారు.

# వైసీపీ మూకల దాడిని తీవ్రంగా ఖండించిన టీడీపీ నేతలు

శ్రీకాళహస్తి, జనవరి 20,గాయత్రి వార్తలు:రిపోర్టర్ : రంజిత్



శ్రీకాళహస్తి పట్టణ టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి, నందమూరి అభిమాన సంఘం రాష్ట్ర నాయకుడు వజ్రం కిషోర్‌పై పెనుబాక గ్రామంలో వైసీపీ మూకలు జరిపిన దాడిని టీడీపీ నేతలు తీవ్రంగా ఖండించారు. కూటమి ప్రభుత్వంలో శాంతిభద్రతల పరిరక్షణకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కఠిన చర్యలు తీసుకుంటున్నప్పటికీ, వైసీపీ అల్లరి మూకలు 'రప్పా..రప్పా' నినాదాలతో రెచ్చిపోతూ ప్రశాంతతకు విఘాతం కలిగిస్తున్నాయని విమర్శించారు.ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న నేపథ్యంలో, దాన్ని సహించలేక వైసీపీ శక్తులు ఇలాంటి దాడులకు పాల్పడుతున్నాయని ఆరోపించారు. ఈ ఘటనపై పోలీసు యంత్రాంగం కఠిన చర్యలు తీసుకోవాలని టీడీపీ నాయకులు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా దాడిలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వజ్రం కిషోర్?ను బొజ్జల బృందమ్మ మరియు టీడీపీ నాయకులు పరామర్శించారు. బాధితుడికి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. దోషులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కోరారు.

# గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన బొజ్జల బృందమ్మ

శ్రీకాళహస్తి, జనవరి 20, గాయత్రి వార్తలు: రిపోర్టర్ :



గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాతృమూర్తి బొజ్జల బృందమ్మ, పట్టణంలోని గురుకుల పాఠశాల హాస్టల్?ను సందర్శించారు.హాస్టల్?లో విద్యార్థులకు అందిస్తున్న భోజన నాణ్యతను ఆమె స్వయంగా రుచి చూసి పరిశీలించారు. అలాగే వంటగది పరిశుభ్రత, ఆహార పదార్థాల నిల్వ, వంట నిర్వహణ విధానాలను నిశితంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మన ఇంటి బిడ్డల్లాంటి విద్యార్థులకు మెరుగైన వసతులు, పౌష్టికాహారం అందించడంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని హాస్టల్ యంత్రాంగాన్ని ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రతపై నిర్లక్ష్యం వహించరాదని స్పష్టం చేశారు.

# నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్ట్‌లో ప్రతిభ చాటిన శ్రీ చైతన్య విద్యార్థులు

శ్రీకాళహస్తి, జనవరి 20,గాయత్రి వార్తలు:రిపోర్టర్ : రంజిత్



పట్టణం నందు శ్రీరామ్ నగర్ కాలనీలోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు ప్రతి సంవత్సరం నేషనల్ లెవెల్?లో నిర్వహించే నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్ట్ (ఖాా)లో ఈ ఏడాది కూడా అద్భుతమైన ప్రతిభను కనబరుస్తూ విజేతలుగా నిలిచారు. ఈ సంవత్సరం నవంబర్ నెలలో నిర్వహించిన ఖాూ పరీక్షకు లెవెల్––2లో ఎంపికైన 167 మంది విద్యార్థులు హాజరుకాగా, వారిలో 161 మంది ఎంపిక కావడం విశేషంగా నిలిచింది.గెలుపొందిన విద్యార్థుల్లో 13 మందికి నగదు బహుమతులు, 79 మందికి మెడల్స్‌తో పాటు మెరిట్ సర్టిఫికెట్లు, మరో 69 మందికి మెరిట్ సర్టిఫికెట్లు అందాయి. ఈ విజయంపై పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ఎ. రూపాదేవి మాట్లాడుతూ, పాఠశాలలో నిర్వహించే ఇటువంటి పోటీ పరీక్షలు విద్యార్థుల్లో పోటీతత్వాన్ని పెంపొందించడంతో పాటు జ్ఞాన స్థాయి, ఆలోచనా శక్తిని మెరుగుపరుస్తాయని తెలిపారు. ఆత్మవిశ్వాసం, తెలివితేటలను పెంచే ఈ తరహా పరీక్షల్లో తమ విద్యార్థులు సాధించిన విజయం పాఠశాలకు గర్వకారణమని పేర్కొన్నారు.అలాగే ఎ.జి.యం సురేష్ మాట్లాడుతూ, క్రమశిక్షణతో కూడిన చదువు, ఉపాధ్యాయుల సరైన మార్గనిర్దేశం, తల్లిదండ్రుల సహకారంతో విద్యార్థులు ఈ స్థాయి విజయాన్ని సాధించారని అభినందించారు. ఈ కార్యక్రమంలో డీన్ త్రివేణి, ఇన్?చార్జులు శ్రీహరి, వంశీతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# దివ్య దినోత్సవం సందర్భంగా సుఖ బ్రహ్మ ఆశ్రమంలో విశేష పూజలు

శ్రీకాళహస్తి, జనవరి 20,గాయత్రి వార్తలు:



శ్రీకాళహస్తిలోని సుఖ బ్రహ్మ ఆశ్రమంలో దివ్య దినోత్సవాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆశ్రమాన్ని సద్గురు శ్రీ మలయాళ స్వామి ప్రారంభించిన దినాన్ని పురస్కరించుకుని విశేష పూజలు, హోమ కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమాలు ఆశ్రమ పీఠాధిపతి శ్రీ విద్యా స్వరూపానందగిరి స్వామి ఆధ్వర్యంలో నిర్వహించగా, శ్రీ మలయాళ స్వామి, సద్గురు శ్రీ విద్యాప్రకాశానంద స్వామి చిత్రపటాలకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం విశిష్ట హోమ పూజలు, భగవద్గీత నామస్మరణ భజనలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ, 1950లో మాఘమాసంలో స్థాపితమైన సుఖ బ్రహ్మ ఆశ్రమం ఆధ్యాత్మిక సేవల కేంద్రంగా కొనసాగుతూ, సద్గురు శ్రీ విద్యాప్రకాశానంద స్వామి ఆశయాలను ముందుకు తీసుకువెళ్తోందని తెలిపారు.

# ప్రజా సంక్షేమానికి కూటమి ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనం - 102 మంది లబ్ధిదారులకు 34.26 లక్షల చెక్కుల రూపాయల సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

**– పేదలకు కార్పొరేట్ వైద్య సేవల లక్ష్యంతో సీఎం సహాయనిధి చెక్కులు అందజేసిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**

గాయత్రి వార్తలు:



ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ధ్యేయంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రత్యక్ష నిదర్శనంగా చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది.నియోజకవర్గంలోని పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తన సిఫార్సు లేఖల ద్వారా సీఎం సహాయనిధికి పంపించిన మెడికల్ బిల్లుల ఆధారంగా 102 మంది లబ్ధిదారులకు అక్షరాలా ?34,26,529 రూపాయల చెక్కులు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త విజయవాడ శ్రీ దుర్గా మల్లేశ్వర దేవస్థాన బోర్డు డైరెక్టర్ తంబళ్లపల్లి రమాదేవి భారతీయ జనతా పార్టీ ఓబీసీ ప్రధాన కార్యదర్శి తొర్లికొండ సీతారామయ్య కూటమి నేతలతో కలిసి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య నేరుగా లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం అని స్పష్టం చేశారు ప్రజల కష్టాలను ప్రత్యక్షంగా గుర్తించి వారికి అవసరమైన సహాయాన్ని వేగంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు ఈ సహకారానికి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ఉపముఖ్యమంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు చెక్కులు అందుకున్న లబ్ధిదారులు హర్షధ్వానాల మధ్య కూటమి ప్రభుత్వానికి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వానికి ప్రధాన ప్రాధాన్యత అనే విషయం మరోసారి ఈ కార్యక్రమం ద్వారా రుజువైంది ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీల రాష్ట్ర ఉపాధ్యక్షులు కోగంటి వెంకట సత్యనారాయణ బాబు మండల/పట్టణ పార్టీ తెదేపా అధ్యక్షులు గ్రామ/వార్డు తెదేపా అధ్యక్షులు వార్డు కౌన్సిలర్లు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్లు వివిధ హోదాల రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు కూటమిన్ నేతలు లబ్ధిదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# వంతడుపుల-కాలువ గట్టు దారిలో గుంతలు పూడ్చాలి

**- బూజునూరు సర్పంచ్‌కు రైతుల వినతి**

గాయత్రి వార్తలు:



బూజునూరు గ్రామ పరిధిలోని వంతడుపుల రోడ్ బ్రిడ్జి నుంచి కాలువ గట్టు దారి వరకు ఇరువైపుల ఏర్పడిన గుంతలను వెంటనే పూడ్చి, రైతులకు కలుగుతున్న ఇబ్బందులను తొలగించాలని రైతులు గ్రామ సర్పంచ్ చర్లపల్లి శ్రీనివాస్?ను కోరారు.

ఈ మేరకు రైతుల తరపున సరిగొమ్ముల మనోహర్, జ్యోతి మనోహర్, సోమిడి చేరాలు, సరిగొమ్ముల హరి ప్రసాద్, సరిగొమ్ముల శ్రీనివాస్, సరిగొమ్ముల కిషన్, లక్ష్మణ్, కల్లెపల్లి నవీన్, ఇల్లందుల సదానందం, అంజి, దామోదర్, సరిగొమ్ముల లత, రజిత, రాములు కలిసి సర్పంచ్?కు వినతి పత్రం అందజేశారు.

ఈ మార్గంలో గుంతలు ఏర్పడటంతో వ్యవసాయ పనుల కోసం పొలాలకు వెళ్లే రైతులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు తెలిపారు. ముఖ్యంగా వర్షాకాలంలో ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. వెంటనే మరమ్మత్తులు చేపట్టి రాకపోకలు సురక్షితంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని సర్పంచ్ చర్లపల్లి శ్రీనివాస్ రైతులకు హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

# చౌడేశ్వరి దేవిని దర్శించుకున్న మాజీమంత్రి నిరంజన్ రెడ్డి

గాయత్రి వార్తలు:



పెబ్బేర్ మున్సిపల్ కేంద్రంలో కొలువైన చౌడేశ్వరిదేవి అమ్మ వారిని మాజీ మంత్రి వనపర్తి అభివృద్ధి ప్రదాత సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.శ్రీ సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ పురాతన కాలం నుంచి గ్రామదేవత గా భక్తుల పాలిట కొంగు బంగారమైన ప్రతి ఏటా జరిగే జాతరకు వేలాది మందితో అంగరంగ వైభవంగా జరిగే జాతరగా చౌడేశ్వరిదేవి జాతర అని,చుట్టుపక్కల మండలాల వారే కాకుండా హైదరాబాద్ తదితర ప్రాంతాల వారు భారీగా తరలి వస్తారు. మూడు రోజుల పాటు జాతర మండల కేంద్రం పండగ వాతావరణం ఏర్పడింది అని అన్నారు.జాతర లో వివిధ స్టాల్ ను సందర్శించి, చిన్నారులను ఆడపడుచులను ఆప్యాయంగా పలకరించి వారితో ఫోటోలు దిగారు.కార్యక్రమంలో వనం రాములు,దిలీప్ రెడ్డి,నాయకులు కర్రె స్వామి,పార్వతి, శ్యామలమన్యం,ఎల్లా రెడ్డి, ఎల్లయ్య,వేణు,శంకర్ నాయుడు, రాజశేఖర్,వడ్డె రమేష్,పబ్బ శేఖర్ గౌడ్,గోనెల సహదేవుడు,సాయి రెడ్డి,గోవర్ధన్ రెడ్డి,యాదగిరి గౌడ్ భారతి,జ్యోతి,సంతోష్ తదితరులు పాల్గొన్నారు

# ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ..

గాయత్రి వార్తలు:



కామారెడ్డి జిల్లా బిచ్కుంద మున్సిపాలిటీ పరిధిలోని కందర్?పల్లి గ్రామంలో మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేమాట్లాడుతూ.. మహిళల ఆర్థిక–సామాజిక అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం అయితే కుటుంబం, సమాజం, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని చెప్పారు.

# పుల్కల్ '108'ను తనిఖీ చేసిన ప్రోగ్రామ్ మేనేజర్

గాయత్రి వార్తలు:



పుల్కల్ మండల కేంద్రంలోని 108ను ఉమ్మడి మెదక్ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ బోయిని సంపత్ మంగళవారం తనిఖీ చేశారు. వాహనంలోని మందుల నిల్వలు, వైద్య పరికరాల పనితీరు, రికార్డులను పరిశీలించారు. అత్యవసర సమయాల్లో బాధితుల నుంచి ఫోన్ రాగానే సిబ్బంది స్పందించి ప్రాణాపాయం నుంచి కాపాడాలని సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించరాదని, వాహనాన్ని ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు.

# హాజరత్ సయ్యద్ మురాడ్ అలీ షా దర్గా ఉర్సు ఉత్సవాల్లో పాల్గొన్న బీఆరస్ నాయకులు మాద్రి పృథ్వీరాజ్.

గాయత్రి వార్తలు:



పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని హాజరత్ సయ్యద్ మురాడ్ అలీ షా దర్గా లో నిర్వహించిన ఉర్సు ఉత్సవాల్లో బీఆరచవతీతీచస్ నాయకులు, ఫౌండేషన్ కో–ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ గారు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ గారు మాట్లాడుతూ, ఉర్సు ఉత్సవాలు ఆధ్యాత్మికతతో పాటు సమాజంలో సౌహార్దం, శాంతి మరియు ఐక్యతను పెంపొందించే సంప్రదాయ కార్యక్రమాలని పేర్కొన్నారు. ప్రజలందరి శ్రేయస్సు, సుఖసంతోషాలు మరియు అభివృద్ధి కోసం ఇలాంటి వేడుకలు ప్రేరణగా నిలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు లియాకత్ అలీ గారు, బషీర్ గారు, ఆదిత్య రెడ్డి గారు, మైనారిటీ సోదరులు, యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వం లో నూతన సర్పంచ్ అమృత్ అభివృద్ధి పనులకు పెద్దపీట

గాయత్రి వార్తలు:



ఝరాసంగం మండలంలోని బొప్పన్ పల్లి గ్రామం లో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ప్రజా ప్రభుత్వం లో సంక్షేమ కార్యక్రమాలు గ్రామాల అభివృద్ధిలో భాగంగా వీధిలైట్లు మరియు బోర్ మరమ్మత్తులు చేయించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. నూతనంగా ఎన్నికైన బోపన్ పల్లీ సర్పంచ్ గారు ఎంతో శ్రద్ధ చూపుతూ గ్రామం పట్ల పాడైపోయిన బోరు మోటర్లు కొత్త మోటర్లు తెచ్చి తెచ్చి వేయించడం జరిగింది. అభివృద్ధి లో ముందుకు సాగుతున్న బొప్పన్ పల్లీ సర్పంచ్ ఎల్లవేళల్లో ప్రజల మధ్యలో బాధలు తెలుసుకొని తక్షణమే దాని బాగు చేయడం జరిగింది

**GAYATHRI VARTHALU Publisher, Editor and Owned by Maddineni Nageswara Rao,** SVN Colony, Guntur, Andhra Pradesh - 522006. PRGI Reg No - APTEL/25/A1201 .. Cell No - 7386045673 ..... Printed At SUNDAY PRINTING PRESS, SVN Colony, Guntur, Andhra Pradesh - 522006 ..Cell No - 7386045673.